

## నేడు పొంగులేటి రైతు భరోసా ర్యాలీ

3వ పేజీలో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 06, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ఏరోజుకారోజు ధాన్యం

# దిగుమతి చేసుకోవాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశం

ఖమ్మం, మే 5-కెరటం న్యూస్:

2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేసుకోవాలని మిల్లర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికా రులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లుల బాధ్యులు, పౌరసరఫరాల, సహకార, ఐ.కె.పి, మార్కెటింగ్ శాఖ అధికారులతో ధాన్య కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేపట్టి, ఇప్పటి వరకు 222 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రారంభించిన మిగతా 2లో..





### చేనేత నూలుపై 4 శాతం

# పన్ను ఎత్తేస్తాం

- కేంద్రం విధించే జీఎస్టీ సైతం రాష్ట్ర ప్రభుత్వమే కడుతుంది
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

చేనేత నూలుపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న 4 శాతం పన్నును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎత్తివేస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 50వ రోజు శుక్రవారం రాత్రి పోచంపల్లికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్లో భట్టి విక్రమార్క ప్రజలనుదేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో..

### నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులంతా

# భారీగా కదలిరండి: పువ్వాళ్ళ

- నిరుద్యోగులతో ఆడుకుంటున్న కేసిఆర్: అన్వేష్ రెడ్డి
- ప్రభుత్వ పెద్దల అండదండలతోనే పేపర్ లీకేజీలు: మహ్మాద్ జావేద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో నెలకొన్న విచిత్ర పరిస్థితులు, నిరుద్యోగ సమస్యలు, పేపర్ లీకేజీ లకు వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈనెల మే 8 న హైదరాబాద్ సరూర్ నగర్ మైదానంలో జరుగు ఆలిండియా కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో..





# గంటలో ఛేదించారు!

- గంటలోనే దారి దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్

3వ పేజీలో..

## చేనేత నూలుపై 4 శాతం

# పన్ను ఎత్తేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

నూలుపై విధిస్తున్న జీఎస్టీ 18 శాతాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వ భరించే విధంగా ఆ డబ్బులను కేంద్రానికి చెల్లిస్తామని చెప్పారు. రైతు బీమా తరహాలోని చేనేత కార్మికులతోపాటు ప్రతి కార్మిక కుటుంబానికి బీమా తీసుకువచ్చి ప్రతి కుటుంబం భయం లేకుండా బతికే రోజులు ఇందిరమ్మ రాజ్యంలో తీసుకువస్తామని వివరించారు. అధికారంలోకి వస్తే మూసి ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ప్రక్షాళన విస్మరించి ట్రీట్మెంట్ ప్లాంట్లను కూడా ఎత్తివేయడం బాధాకరమని పేర్కొన్నారు. మూసి కాలుష్య వాటర్ తో ఇబ్బంది పడుతున్న రైతాంగ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో 18 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్, తెచ్చిన ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పు ఖర్చుచేసి రాష్ట్రంలో కేకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. కనీసం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వకుండా తెలంగాణ సంపదను పూర్తిగా ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేశారని మండిపడ్డారు. సోనియా గాంధీ నాయకత్వం లో తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టం ద్వారా పంపిణీ చేసిన పోడు భూముల రైతులకు ధరణి వచ్చిన తర్వాత హక్కులు లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని వివరించారు. ఆదిలాబాద్ అడవి బిడ్డలు తమకు భూమిపై హక్కు కల్పించి రక్షించాలని, టిఆర్ఎస్ పరిపాలన వద్దు తిరిగి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటామని సిద్ధమవుతున్నారని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసి 60 ఉద్యోగాలను బిఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టిందని వెల్లడించారు. 1.05 లక్షల ఉద్యోగాల గాను 42 వేలకు కుదించి స్థానిక ఉద్యోగుల జీవితాలను రోడ్డు పాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దరింపడానికి సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి కదం తొక్కుతున్నారని వెల్లడించారు. ఎంబీఏ ఎంఏపీ హెచ్డి చదివిన విద్యార్థి నిరుద్యోగులకు కొలువులు రాకపోవడంతో గడ్డాలు పెంచుకొని రోడ్ల పైన పిచ్చోళ్ళ మాదిరిగా తిరుగుతున్నారని ఇందుకేనా తెలంగాణ తెచ్చుకున్నదని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాదయాత్రలో భాగంగా హనుమకొండ నుంచి వస్తుండగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నా పాదయాత్రకి ఎదురొచ్చి వారి క్యాంపస్కు తీసుకువెళ్లి వారు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించడమే కాకుండా కొలువులు ఇవ్వకుండా విద్యార్థి నిరుద్యోగులను దగా చేసిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కదం తొక్కుతున్నట్లు వెల్లడించారు. 28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరిట 1.25 లక్షల కోట్ల రూపాయలకు పెంచి ఒక ఎకరానికి కూడా అదనంగా సాగునీరు ఇవ్వడం లేదన్నారు. కాళేశ్వరం 16వ ప్యాకేజ్ లో నిర్మాణం చేస్తున్న బసవపురం రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం, లప్ప నాయక్ తండా, చోక్లా తండా భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా వారి భూములను పోలీసుల చేత ఖాళీ చేయించి బలవంతంగా గుంజుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. పోలీస్ హింస రాజ్య హింస చూపించి అమాయక దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకోవడం బాధాకరమన్నారు. కొదమసింహాముల కదం తొక్కుతూ కవాతు చేస్తున్న భువనగిరి యువతను చూస్తుంటే 2023- 24 అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లా పై మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయంగా కనిపిస్తుందన్నారు. గోల్కొండ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## ఏరోజుకారోజు ధాన్యం

# దిగుమతి చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

కొనుగోలు కేంద్రాల్లో 127 కొనుగోలు కేంద్రాల ద్వారా 3860 మంది రైతుల నుండి 36442.040 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిదని, 213 మంది రైతుల కు రూ. 3,38,54,832 లు వారి ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. కోనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బం దులకు గురిచేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. తరగు పేరిట రైతులను ఇబ్బంది పెట్ట వద్దని ఆయన తెలిపారు. ధాన్యం దిగుమతికి కేటాయించిన వాహనా లను నిరంతరం అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ద్వారా కమీషన్ లబ్ధిపొందుతున్నందున కేంద్రాల భాధ్యులు కేంద్రాల్లో టార్పాలిన్‌లు, నీడకు షామియానా, గన్నీబ్యాగులు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. మిల్లర్లు కొనుగోలు కేం ద్రాల బాద్యులు రైతులకు తొడ్పడుతున్నాం అనే భావన కాకుండా వారి నుండే ఆదాయం పొం దుతున్నందున భాధ్యతగా వ్యవహరించి రైతు లకు సహకరించాలన్నారు. ఎఫ్‌సిఐ ద్వారా అదనపు గోదాములు, స్టేట్ వేరింగ్‌హౌస్ గోదా ముల లీజుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తాల్ లేకుండా చూడాలని, తేమశాతం ఆమోదానికి మించి ఉండకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డి.సి.ఎం.ఎస్ చై ర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సోములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ అధికా రిణి విజయనిర్మల, జిల్లా రవాణా శాఖ అధికారి టి. కిషన్‌రావు, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మారాజేశ్వరరావు, మిల్లర్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులంతా

# భారీగా కదలిరండి

(మొదటిపేజీ తరువాయి..)

జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పాల్గొనే నిరుద్యోగ నిరసన సభకు ఖమ్మం నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు అంద రూ భారీగా సభకు హాజరు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపు ఇచ్చారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందే నీళ్ళు,నిధులు, నియామకాల కోసం జరిగింది అలాంటి రాష్ట్రంలో నేడు నియామకాలు చెప్పటడం లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెచండం వలన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు, లేక లేక పెట్టిన పోస్టులకు జరిగిన పరీక్షలు అన్ని పేపర్ లీకేజీ తో లోపభూయిష్టంగా వ్యవస్థను తయారు చేశారు అందుకు కాంగ్రెస్ చేసే పోరాటానికి ఈనెల 8 న సరూర్ నగర్ లో జరిగే ప్రియాంకా గాంధీ సభకు భారీగా కదలిరండి సభను విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అనేక పరీక్షలు లీకేజీ జరిగాయి, ఎంసెట్, ఇంటర్, ఇప్పుడు ఈ ఉద్యోగ నియామకాల పరీక్షలు కూడా లీకేజీ జరిగినాయి వీటి వెనక ప్రభుత్వ పెద్దల అస్తం ఉన్నది అని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ అన్నారు అందుకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సరూర్ నగర్ మైదానంలో జరుగు ప్రియాంకా గాంధీ సభకు హాజరు కావాలని కోరారు.

# 7న మెగా వైద్య శిబిరం

- **కాళ్ళల్లో నరాలకు చెందిన వేరికోస్ వెయిన్స్ చికిత్స**
- **శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో క్యాంపు ఏర్పాటు**
- **విలేకర్ల సమావేశంలో మేవేన్ మెడికల్ సెంటర్ వైద్యులు మదన్ మోహన్**

ఖమ్మం, మే 5-కెరటం న్యూస్ :

ఈ నెల 7న ఆదివారం ఖమ్మంలోని “శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ” ఆస్పత్రిలో ‘మెగా వైద్య శిబిరం’ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్‌కు చెందిన ‘మేవేన్ మెడికల్ సెంటర్’ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్ తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ మదన్ మోహన్, మార్కెటింగ్ మేనేజర్లు రవి, ఎన్.కుమార్‌లు పాల్గొని మాట్లాడారు. కాళ్ళల్లో నరాల బలహీనత, అదేవిధంగా ఫైల్స్, ఫిషర్స్, ఫిస్టులాకు అడ్వాన్స్ లేజర్ చికిత్సా ఓ.పి. సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. దురద, మలం మాటి మాటికి రావటం, పూర్తిగా ఒకేసారి రాకపోవటం, మల విసర్జన సమయంలో పేగు లోపల మాంసంలాగ వున్నట్లు అనిపించటం, కడిగినప్పుడు చేతికి మాంసంలా తగలడం, నొప్పిలేకుండా రక్తం స్రావం కావడం, కాళ్ళల్లో వాపు, మంట, కాళ్ళపై నరాలు ఉబ్బటం, నొప్పి, రంగు మారటం, పుండ్లు పడటం, కాళ్ళు బరువెక్కటం, దురద తదితర అంశాలకు చెందినవాటికి నామ మాత్రపు ఓ.పి. ఫీజుతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ ఇంటర్నేషనల్ రేడియాలజిస్ట్ మేవెన్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ పటేల్ కోల, అలాగే పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా సేవలకోసం ప్రముఖ సీనియర్ సర్జన్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ తదితర ప్రముఖ వైద్యులు పాల్గొంటారని తెలిపారు. మేవెన్ మెడికల్ సెంటర్ లో గత 12 సంవత్సరాలుగా వేరికోస్ వెయిన్స్ కు అద్భుతమైన చికిత్స అందిస్తున్నామని, సుమారు 10వేలకు పైగా వేరికోస్ వెయిన్స్ బాధితులకు చికిత్సను అందించటం జరిగిందన్నారు. బాధితులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.



# కర్షకులకు మద్దతుగా కిసాన్ కాంగ్రెస్

### తడిసి మొలకలు వచ్చిన ధ్యాన్యన్ని కోనుగోలు చేయాలి జాయింట్ కలెక్టర్ మదుసూదన్ కి వినతిపత్రం ఇచ్చిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

నిన్న మధిర నియోజకవర్గం లో ఐదు మండలాల్లో దెబ్బ తిన్న పంటలు, తడిసిన మొక్కజొన్న, ధాన్యం కళ్ళాలను పరిశీలించిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకట అన్వేష్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గురువారం ఖమ్మం అదనపు కలెక్టర్ మదుసూదన్ కి వినతి పత్రం అందజేశారు. గురువారం అదనపు కలెక్టర్ మధుసూదన్ ని కలిసి వినతిపత్రం ఇచ్చి అనంతరం తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని చూపించారు, జాయింట్ కలెక్టర్ మధుసూదన్ స్పందించి కోనుగోలు చేస్తాం హామి ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టి పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దాసరి డానియల్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జి ముద్దునూరి మధుసూధన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు వడ్డే నారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మత్కేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచం కోటేశ్వరావు, మేర రామారావు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి రైతు భరోసా ర్యాలీ

**ఖమ్మం :కెరటం న్యూస్**

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని... ఎకరాకు రూ. 30వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 6న శనివారం ఖమ్మంలో పొంగులేటి శీనన్న ఆధ్వర్యంలో రైతు భరోసా ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వందలాది మంది రైతులతో పొంగులేటి క్యాంపు కార్యాలయం నుండి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

**వైరా, కెరటం న్యూస్**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ,5 వార్డు లో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం వైర మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. 12వ వార్డులో మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ సోదరులు నిర్మించిన నూతన గృహప్రవేశంలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 5 వార్డ్ లో నేరెళ్ల శ్రీనివాసరావు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,మాదినేని దుర్గా ప్రసాద్, వనమా చిన్ని, నూకల వాసు ,హనుమకొండ రమేష్ ,మిట్టుపల్లి నాగేశ్వరావు, నల్గొండ నాని ,మడుపల్లి కృష్ణ ,బత్తుల లింగారావు, కారుకొండ బోసు పోశం శ్యామ్, అనుములు సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఖమ్మం సుడా చైర్మన్ విజయ్ కుమార్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని పెవిలన్ గ్రౌండ్ నందు ప్రొప్రైటర్ కార్తికేయ శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్. ఎస్.అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్. అనంతరం ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన 50వేల రకాల అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో స్టాల్స్ ను వీక్షించారు. ఈ సంవత్సరం వేసవి సెలవులలో పిల్లల ఆటల కొరకు ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసిన వారి బృందాని అభినందించారు. ఎగ్జిబిషన్ నందు చిన్న పెద్ద పిల్లల ఆటల వస్తువులు మరియు 50 రకాల వస్త్రాల దుకాణాలు,స్టాల్స్ ఏర్పాటు చేయడం, ఎగ్జిబిషన్ నేటి నుండి 40 రోజుల వరకు ఉంటుంది,ఎగ్జిబిషన్ సమయం ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 10 గంటల వరకు ఉంటుంది. కావున నగర ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలెపు విజయ వెంకటరమణ,బుడిగం శ్రీనివాసరావు,రాపర్తి శరత్,నాయకులు గౌరీనాథ్,జాని,ఎగ్జిమిషన్ నిర్వాహకులు కార్తికేయ, శ్రీనివాస్,సంతోష్,అంజి, వెంకటేష్,మరియు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దారిదోపిడి కేసును గంటలో ఛేదించిన పోలీసులు

### పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్

**ఖమ్మం క్రైం, కెరటం న్యూస్**

దారిదోపిడి కేసును గంటలో ఛేదించి నిందుతుని సి.సి.ఎస్, ఖమ్మం రూరల్ పోలీసులు. అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిందుతుడి నుండి రూ. 48,000 విలువ చేసే ( 8 ) గ్రాముల బంగారం స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటలకు సి.సి.ఎస్., ఖమ్మం రూరల్ పోలీసులకు నమ్మదగిన సమాచారం పై పెద్ద తండా వద్ద ఒక వ్యక్తిని ఆటో నెంబర్ టీఎస్0 4 గల దాని తో అదుపులోనికి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందుతుడిది ఖమ్మం రూరల్ మండలం గుండాల తండా గ్రామం తనగంపాడు పంచాయతీ నివాసి అయిన గూగులోత్ మోహన్ (25) ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందుతుడి జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని శుక్రవారం మధ్యాహనం 12:30 గంటల సమయంలో పాత బస్ స్టాండ్ వద్ద పందిళ్లపల్లి (చింతకాని మండలం ) చెందిన ఆల వాల రాంబాయి రామ్ లీలా ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్ళుటకు ఆటో ఎక్కింది. రామ్ లీలా ఫంక్షన్ హాల్ వద్దకు తీసుకొని వెళ్లకుండా గూడురుపాడు ఊరు దా టిన తర్వాత శ్మశాన వాటిక వద్దకు తీసుకొని వెళ్ళి ఆమెను రాయితో తలపై కొట్టి మెడలోని బంగారు గొలుసును తీసుకొని పోయినట్లు తెలిపినాడు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న ఏసిపి సిసిఎస్ టి. రవి, ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి, సిసిఎస్ సిఐ ఏన్ మల్లయ్య స్వామి, ఖమ్మం రూరల్ సి.వి. రాజా రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## బాస్కెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ ప్రారంభం





**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నందు బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇండోర్ బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులందరికి ఆల్ ది బెస్ట్ చెప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలెపు విజయ వెంకటరమణ,బుడిగం శ్రీనివాసరావు, రాపర్తి శరత్,నాయకులు గౌరీనాథ్,జానీ, బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల పోస్టులను రెగ్యులర్ చేయాలి : సీపీఐ.



**పెనుబల్లి, కెరటం న్యూస్**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారి డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 రోజులుగా పెనుబల్లి మండల కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల శిబిరాన్ని సీపీఐ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ చట్టబద్ధంగా పరీక్షలు రాసి మెరిట్ తో ఉద్యోగం లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయిన తర్వాత కూడా రెగ్యులర్ చేయకపోవడం బాధాకరమని విమర్శించారు. 2సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ ను 4 సంవత్సరాలుగా పొడిగిస్తూ చివరిగా ఏప్రిల్ 11 కు 4 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని,రెగ్యులర్ కాకుండానే కొంతమంది కార్యదర్శులు మరణించారని వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు లో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజూ గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు నర్సరీ ల నిర్వహణ,మొక్కల రక్షణ వంటి కార్యక్రమాలతో అనునిత్యం గ్రామాలకు అనుబంధంగా ఉండే కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం శోచనీయమని విమర్శించారు. కార్యదర్శుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారికి మద్దతుగా సీపీఐ కార్యకర్తలు వుంటారని,వారి ఆందోళనల్లో పాలు పంచుకుంటామని సుధాకర్ తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సీపీఐ మండల నాయకులు పొదిల భాస్కర్, పెనుబల్లి పి ఎ సి ఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య,పుల్లయ్య ,గిరిజన సంఘం నాయకులు సవలం మధు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతమ బుద్ధుని 2567 వ జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ ప్రజా సంఘాల జేఏసీ కార్యాలయంలో గౌతమ బుద్ధుని 2567 జయంతి వేడుకలను బుద్ధుని చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ భారత దేశపు ప్రథమ సామాజిక విప్లవకారుడు గౌతమ బుద్ధుడు అని అతని మార్గాలు ప్రస్తుత సమాజానికి ఎంతో ఆచరణీయము. అహింస, ప్రేమ, సమతా భావం మొదలైన అంశాల మీద ప్రజలను పెద్ద ఎత్తున జాగ్రత్తపరిచిన మహా జ్ఞాని. సత్యాన్వేషణ తో జీవితాలను సాగించాలని, వాంఛలను అదుపులో ఉంచుకుంటే ఆనందమయ జీవితాన్ని పొందవచ్చని ఉద్బోధించారు .పౌర్ణమి రోజున వెలుగును అమావాస్య రోజున చీకటిని గురించి మనం ఎరుగుదుము. ప్రతి మనిషి యొక్క జీవితాన్ని చీకటి ఆవరించి ఉన్నది. ఆ చీకటిని పారదోలే జ్ఞాన వెలుతురు కొరకు ఒంటరిగానే బయలుదేరి, కఠోరమైన సాధన తర్వాత ఒక విప్లవాత్మకమైన "ధర్మ దీపం" ను కనుగొని దానిని సమస్త జనావళికి అందించిన గొప్ప దార్శనికుడు గౌతమ బుద్ధుడు. బుద్ధి పరంగా సరియ్యైన జ్ఞానాన్ని పొందలేనంత వరకు దుఃఖ రహితమైన



ఆనందకరమైన జీవితాన్ని పొందలేమన్న సత్యాన్ని లోకానికి చాటి చెప్పిండు. తను ప్రతిపాదించిన ధర్మానికి మూల స్తంభాలుగ నిలిచిన 25 సూత్రాలను త్రి రత్నాలు నాలుగు ఆర్య సత్యాలు పంచశీల, అష్టాంగ మార్గం దశ పారమితలు" అని 5 విధాలుగా వర్గీకరించిండు. అట్టి సూత్రాలను ఆచరించిన ప్రతి మనిషి దుఃఖ విముక్తుడై ఒక "బుద్ధుడు" గ మారగలడని స్పష్టం చేసిండు. 2567 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రజల భాషయైన "పాళీ" లో పండిత, పామర జనానికి విస్తారంగా బోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుడు. నాటి నుంచి నేటి వరకు ఆయన బోధనలు ప్రపంచ ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. నిద్రాణమై ఉన్న మానవీయతను తట్టి లేపింది బౌద్ధం. అందుకే "ఒక వేళ ఏదైనా ఒక మతాన్ని ఎంచుకొన వలసిన సందర్భం ఏర్పడి నట్లయితే నేను బౌద్ధాన్నే కోరుకుంటానని ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్ ఆరోజుల్లో తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ బచ్చల పద్మాచారి, వల్లెపు సోమరాజ్, భూక్యా రాంబాబు నాయక్, కాకుమాని రామారావు, రెడ్డి క్యాపిటల్స్ ఖమ్మం జిల్లా కన్వీనర్ దొడ్డ శ్రీనివాసరెడ్డి, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్,కత్రం పుష్ప రాజ్, యేసు,కాసోజు శ్రీధరాచారి, వీరన్న నాయక్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, ఐ నరసింహారావు, గోపి, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

## పలు కుటుంబాల పరామర్శ

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నేలకొండపల్లి మండలంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. మండలంలోని మంగ్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో గుండెపోటుతో మరణించిన వజ్జా వెంకట రామారావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాదును, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల బుచ్చాలును పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పైనంపల్లి గ్రామంలో ఎర్ర వెంకటరామారావు నూతన గృహప్రవేశానికి హాజరై ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు మరికంటి రేణుబాబు, వజ్జ శ్రీనివాసరావు, కందరబోయిన భాను ప్రసాద్, మాదాస్ ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జాయింట్ కలెక్టర్‌ని కలిసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం



## ఆపదలో రాష్ట్ర రైతాంగం కనికరం లేని ప్రభుత్వం:రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకేట అన్వేష్ రెడ్డి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట అన్వేష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం ఖమ్మం జిల్లాలో వడగండ్ల వాన, గాలి దుమారానికి దెబ్బతిన్న పంటలను తడిసిన కళ్ళాలను పరిశీలించిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందంఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి క్షేత్రంలో ఉన్న పరిస్థితులను ఆయనకు వివరించారు.. పంటలు కల్లాల కు చేరి నేటికీ 25 రోజులు అవుతున్న కూడా ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలు తెరియలేదు.. క్వింటాలుకు 10 కిలోలు తరుగు ఇస్తేనే కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రం వాళ్ళు రైతులకు చెప్పుతున్నారు. తూకం వేయగానే రైతులకు ట్రక్ సిట్ ఇవ్వడం లేదు. ఇదెక్కడి న్యాయమే అర్థం కావట్లేదు. మొత్తం కొనుగోలు వ్యవస్థను మిల్లర్ల చేతిలో పెట్టి రైతులను నిండా ముంచుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఏమి పట్టనట్లు వుంటున్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే రైతులు విసిగిపోయి దళారులకు అమ్ముకునే విధముముగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మొక్కజొన్న కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో ఇంకా మొదలు పెట్టలేదు. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి లో రైతులు ఆగం అవుతున్నారు. ఒక దిక్కు వడగండ్ల వానకు మొక్కజొన్న అంత నెలకొరిగి మొలకలొస్తున్నాయి. ప్రభుత్వం కొనుగోలు మొదలు పెట్టకపోవడం వలన దళారుల 1500 లకే కొంటున్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి ఇప్పటికే రైతులు పెట్టుబడి వ్యయం పెరిగింది అందుకే వేరే ఉరులల్లో ఉన్న కేంద్రాలకు పంటను తరలించే అంత ఖర్చు రైతు పెట్టుకునే స్థితిలో లేరు.. మంచిగా ఆరబెట్టిన వరి పంటను కూడా పది కేజీలు తరుగు అయితేనే కాటా వేస్తాం అని ఏర్రు పాలేము మండలం లో ఇక సొసైటీ అధికారి చెప్పడం చూస్తే అధికారులు కూడా కలిసే రైతులను మోసం చేస్తున్నట్లు ఉన్నది. ఇలాంటి అన్నింటి మీద తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం కోరింది.

వారిలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్,పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర రావు, వడ్డే నారాయణ రావు,దాసరి డానియల్,కందిమళ్ళ వీరబాబు, కొప్పుల గోవింద రావు,చెన్నారావు, రామారావు తదతరులు ఉన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జయంతి



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

పెట్టుబడిదారీ దోపిడి వ్యవస్థ గుట్టు విప్పి సమసమాజ స్థాపనకై దోపిడి రహిత సమాజ నిర్మాణ సిద్ధాంతానికి పితామహుడు కారల్ మార్క్స్ 205 జయంతిని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటానికి ముక్కా సీతారాములు గారు దండ వేశారు. జయంతిని పురస్కరించుకొని సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఒక దేశాన్ని మరో దేశం ఒక మనిషిని మరో మనిషి ఒక జాతిని మరో జాతి దోపిడీ నుండి కాపాడుటకు, ప్రకృతి వనరులను,ప్రజా సంపదను ప్రజలందరి కి సమాన పంపిణీకై, పరిష్కారం చూపిన కమ్యూనిస్టు సిద్ధాంత పితామహుడు కారల్ మార్క్స్ అని స్లాగించారు. ఆ సిద్ధాంత వెలుగులో అనేక దేశాలు సోషలిజాన్ని సాధించి మానవజాతిని దోపిడీ నుండి రక్షించాయని పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం మార్క్సిజమేనని కార్మిక వర్గ నాయకత్వంలో సమాజంలోని వివిధ వర్గాలను కలుపుకొని దోపిడి రహిత సమాజాన్ని సాధించడమే భారత దేశ ప్రజలందరి లక్ష్యమని అప్పుడే కార్లు మార్క్స్ కి ఇచ్చే నిజమైన నివాళి అని కే నరేంద్ర తెలిపారు. జయంతి కార్యక్రమంలో ఓడు పోరాట నాయకుడు పాసిని నాగేశ్వరరావు, హమాలి యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, సారయ్య, కోటయ్య,రాయుడు, ప్రవీణ్, శీను, రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్ర దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**సత్తుపల్లి, కెరటం న్యూస్**

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య , మహాలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సత్తుపల్లి లోని వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడుపుతు, నిత్యం పేద ప్రజల పెన్నిధి కోసం కృషిచేసే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు, అనంతరం వివాహ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, అద్దంకి అనిల్, చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, మేకల నరసింహారావు, నరుకుల్ల శ్రీనివాసరావు, మట్ట ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు కొండపల్లి రమేష్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, పలువురు టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



గౌతమ బుద్ధుని 2567 జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలోని బౌద్ధ క్షేత్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుని అంబేద్కర్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బౌద్ధ బిక్షవు ఆదియ నాగసేన, బహుజన నేత బసవయ్య బుద్ధవందనం చేయించారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు పెదపాక వెంకట్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర బిఎస్ఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి అంబేద్కర్ మాట్లాడుతూ బౌద్ధమే ఈ దేశానికి శరణ్యమని అన్నారు. భారతదేశం బౌద్ధ దేశంగా మారినప్పుడు మాత్రమే అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందన్నారు. బౌద్ధానికి జన్మస్థానమైన భారతదేశం బౌద్ధ తాత్వికతతో ముందుకు సాగాలని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు బౌద్ధ ధర్మ మార్గంలో పయనిస్తున్నాయన్నారు. బౌద్ధం ఒక్కటే ఈ దేశంలోని సమస్యలన్నింటికీ పరిష్కార మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మట్టే గురుమూర్తి, పి వెంకట్, ఎన్ సంజీవరావు, పి ఈదయ్య, వరంగల్, కొత్తగూడెం, మహబూబాబాద్ తదితర జిల్లాల బిఎస్ఐ నాయకులు పాల్గొన్నారు.

# ఆందోళన చెందకండి..

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే





మరమగ్గాలకు ఉచిత కరెంటు ఇస్తాం

పేదల భూములు గుంజుకుంటే ఖబర్దార్

గీత కార్మికుల ప్రమాద బీమా ప్రీమియం చెల్లిస్తాం

బునాది గాని కాల్వ పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అసమర్థత

ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్ర భవితవ్యం

**పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విచిత విద్యుత్తు ఇచ్చినట్టుగానే నేత మరమగ్గాలకు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత కరెంటు ఇస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారులి. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బీబీనగర్ మండలం గొల్లగూడెం, మగ్దుంపల్లి, చిన్న పలుగుతండా, పెద్ద పలుగు తండా, గుర్రాల దండి, భట్టుగూడెం పెద్ద రావులపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాదయాత్రకు ప్రజలు అడుగడుగున స్వాగతం పలుకుతూ మహిళలు మంగళ హారతులతో వెల్కమ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అవసరమైనంధున గుడ్డలను తయారు చేయడానికి నేతన్నలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటందన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలోనే నూలు వడికే చెరకు ఉందని, కాంగ్రెస్ పార్టీకి నేత అన్నలకు విడదీయని అనుబంధానికి ఇదే సంకేతం అన్నారు.

గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటే ఖబర్దార్ అని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అధికారంలోకి రావడానికి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇచ్చిన హామీని విస్మరించి గత ప్రభుత్వాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వానికి పేదల ఉసురు తప్పనిసరిగా తగులుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నింటిని పేదలకు పంచుతామని, అసైన్డ్ కమిటీలను తిరిగి పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు. గీత కార్మికులు తాటి చెట్లు ప్రతిరోజు ఎక్కి, దిగడం వారికి పునర్జన్మనేని, ఇంతటి ప్రమాదకరమైన వృత్తిని కొనసాగిస్తున్న గీత కార్మికుల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గీత కార్మికులకు ప్రమాద బీమా ప్రీమియం డబ్బులని ప్రభుత్వం పూర్తిగా చెల్లించి తాటి చెట్టు పైనుంచి పడిన కార్మికులకు ప్రమాద బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గొల్ల,కురుమలకు పంపిణీ చేస్తున్న గొర్ల పథకం అవినీతి మయంగా మారిందని లబ్ధిదారులు తనతో చెబుతున్నట్లు వెల్లడించారు. వేల మంది లబ్ధిదారులు డీడీలు కట్టి ఏడాది దాటినప్పటికీ ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయడం లేదని వివరించారు. కొలువులు రాకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నదని నిప్పులు చెరిగారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో బునాది గాని కాలువ పనులు మొదలుపెట్టినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం పూర్తి చేయకపోవడం అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. బునాది అని కాల్వ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ ఆగమైపోయిందని అన్నారు. నాలుగు కోట్ల మంది చెందాల్సిన సంపద కేసీఆర్ కుటుంబంలో నలుగురు మాత్రమే దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. 2023 -24 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి విద్యార్థిలోక నడుం బిగించిందని వివరించారు. తెలంగాణ ప్రజల సంపద నాలుగు కోట్ల మందికి చెందకుండా దోపిడీ చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం త్వరలోనే ఉందని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్ర భవితవ్యం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రశ్న పత్రాలు లీకం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని వెల్లడించారు. కేజీ నుంచి పీజీ వరకు ఇంగ్లీష్ మీడియం లో ఉచితంగా నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు.





# తమ్మినేని సమక్షంలో సిపిఎంలో చేరిన యువత

## పాలేరులో మీరు పోటీ చేయాలి

## తమ్మినేనికి యువత వినతి



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మీరు పోటీ చేయాలంటూ మండలంలోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన యువత శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి విన్నవించారు. గ్రామానికి చెందిన యువత స్వచ్ఛందంగా ఖమ్మం రూరల్ మండలం తెల్లారిపల్లిలోని తమ్మినేని ఇంటికి వెళ్లి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, దళితులు గిరిజనులు అన్ని వర్గాల ప్రజల సమస్యల పట్ల సమగ్రమైన అవగాహన కలిగిన మీలాంటివారు చట్టసభలలో ఉండడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు. నేడు చట్టసభలలో కమ్యూనిస్టులు లేకపోవడంతో సమస్యలు పేరుకు పోతున్నాయని కమ్యూనిస్టులు ఉద్యమాలు చేయడం ద్వారా కొన్ని సమస్యలు పరిష్కారం అవుతున్న చట్టసభలలో లేకపోవడం వల్ల మరిన్ని సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయన్నారు. అసెంబ్లీలో నిరుద్యోగ యువత, రైతులు, కార్మికులు, మహిళల తరఫున కొట్లాడేది, పోట్లాడేది కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులే అన్నారు. నేడు చట్టసభలలో వారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు, ఆటుపోట్లు ఎదురైనా మీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామంటూ ప్రతినబూనారు. అనంతరం తమ్మినేని సమక్షంలో సిపిఎంలో చేరారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారుతి సూర్యనారాయణ, యువకులు భువనగిరి గోపి, గుడిపల్లి నవీన్, నల్లగుండ్ల సందీప్, ఎస్.కె గఫూర్, ఎస్కే నాగుల్ మీరా, మేగడ లింగారావు తదితరులు పాల్గొన్నారు.